# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిస్టర్ నెం. 4906)
**తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్**
డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500027.

తేది.19-05-2022

## విజ్ఞప్తి

కామ్రేడ్,

తేది. 27-04-2022 న ఎ.యు.ఎ.బి. యొక్క సమావేశం ఢిల్లీలో కా॥ చందేశ్వర్ సింగ్ గారి అధ్యక్షతన జరిగినది. దీనిలో ఎన్.ఎఫ్.టి.ఇ., బి.ఎస్.ఎన్.ఎల్. ఇ.యు., ఎ.ఐ.జి.ఇ.టి.ఒ.ఎ., స్నేహ, ఎ.ఐ.బి.ఎస్.ఎన్.ఎల్.ఇ.ఎ, ఎఫ్.ఎన్.టి.ఒ., సనాటా, బి.ఎస్.ఎన్.ఎల్.ఎం.ఎస్, టిప్పు, బి.ఎస్.ఎన్.ఎల్.ఎ.టి.ఎం, ఎ.ఐ.టి.ఇ.ఇ.ఎ. మరియు బి.ఎస్.ఎన్.ఎల్.ఒ.ఎ.ల ప్రధాన కార్యదర్శులు మరియు వారి ప్రతినిధులు సమావేశానికి హాజరై తేది. 26-04-2022న సి.ఎం.డి. గారితో జరిగిన సమావేశ విషయాలు మరియు ప్రధానంగా తేది. 01-01-2017 నుండి బి.ఎస్.ఎన్.ఎల్. ఉద్యోగులకు (ఎగ్జిక్యూటీవ్, నాన్ ఎగ్జిక్యూటీవ్) రావలసిన 3వ పి.ఆర్.సి. / 3వ వేజ్ రివిజన్ పై సుదీర్ఘ చర్చ జరిగింది. దానిపై అందరు ఏకాభిప్రాయానికి వచ్చి 3వ పి.ఆర్.సి. / 3వ వేజ్ రివిజన్‌ను సాధించుటకు ఆందోళన కార్యక్రమం చేపట్టాలని తీర్మానించారు. అదే విధంగా ఇ2/ఇ3 పే-స్కేళ్ళ సమస్య, జె.టి.ఒ. ఎల్.ఐ.సి., సాబ్, ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ ఖాళీలను పూరించుట గురించి దేశ వ్యాప్తంగా ఒక రోజు ధర్నా చేయాలని కూడా తీర్మానించారు. ఆందోళనా కార్యక్రమాన్ని నిర్ణయించడానికి తేది. 04-05-2022 మరియు 11-05-2022 లలో ఎ.యు.ఎ.బి. ఆన్‌లైన్ మీటింగులు జరిపి ఈ క్రింది కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించారు.

కావున జిల్లా కార్యదర్శులకు మరియు సర్కిల్ కార్యవర్గ సభ్యులకు విజ్ఞప్తి. మీరు అందరితో కలిసి ఎ.యు.ఎ.బి. నిర్ణయించిన కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని విజ్ఞప్తి.

## కార్యక్రమాలు

1) **3వ పి.ఆర్.సి. / 3వ వేజ్ రివిజన్ సాధించుటకు అన్ని జిల్లా సర్కిల్ కేంద్రాలలో తేది. 27-05-2022 పెద్ద ఎత్తున లంచ్ అవర్ డెమాన్స్ట్రేషన్ చేయాలి.**

2) **తేది. 09-06-2022 ఇ.2/ఇ.3 పేస్కేళ్ళ సమస్య, సాబ్, జె.టి.ఒ.ఎల్.ఐ.సి., ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ ఖాళీలను భర్తీ చేయుట గురించి అన్ని కార్యాలయాల ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించాలి.**

3) **3వ పి.ఆర్.సి. / 3వ వేజ్ రివిజన్ గూర్చి తేది. 14-06-2022న ట్విట్టర్ క్యాంపేన్ చేయాలి. (వివరాలు తర్వాత తెలియజేయబడును).**

4. **తేది. 01-06-2022 నుండి 30-06-2022 వరకు 3వ పి.ఆర్.సి. / 3వ వేజ్ రివిజన్ గూర్చి కేంద్ర మంత్రులకు మరియు గౌరవ పార్లమెంట్ సభ్యులకు మెమోరాండంలు సమర్పించాలి.**

ఈ కార్యక్రమాలు అన్ని అయిన తర్వాత ఢిల్లీలో **సంచార్ భవన్ మార్చ్** కార్యక్రమం నిర్వహించబడుతుంది. తేదిని తర్వాత ప్రకటిస్తారు.

కావున మీ కందరికీ మరొక సారి విజ్ఞపి. ఎ.యు.ఎ.బి ఇచ్చిన పిలుపు మేరకు ఆందోళనా కార్యక్రమాలను జయప్రదం చేయగలరని కోరుచున్నాము.

*ఉద్యమాభివందనములతో...*

**(ఎ.రాజమౌళి)**
సర్కిల్ కార్యదర్శి,
తెలంగాణ సర్కిల్, హైదరాబాద్.

**ఎన్.ఎఫ్.టి.ఇ. - జిందాబాద్ / కార్మికుల ఐక్యత - వర్థిల్లాలి / బి.ఎస్.ఎన్.ఎల్. లాంగ్ లీవ్**